


**హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట**

# పంచుకొనుట

**మూలవాక్యము:**

**మత్తయి 27:35** వారు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీట్లు వేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి.

**ప్రవచనము:**

**కీర్తన 22:18** నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు. నా అంగీకొరకు చీట్లు వేయుచున్నారు.

పంచుకోవటం కొంత మందికి ఇష్టం, కొంత మందికి కష్టం. పెద్దలు చెప్పినట్లు ఆనందం, సంతోషం పంచుకుంటే పెరుగుతాయి. కష్టాలు బాధలు పంచుకుంటే తగ్గుతాయి. క్రీస్తు అయితే మన పట్ల ఆయన ప్రేమను పంచాడు. మనము ఏమేమి పంచుకోవాలో, ఏమేమి పంచుకోకూడదో, ఏమేమి పంచుకున్నామో వాక్యములో చూద్దాం.

## 1. సొమ్ము పంచుకొనుట:

**దోపుడు సొమ్ము పంచుకొనుట:**

**సామె 16:19** గర్విష్ఠులతో దోపుడు సొమ్ము పంచుకొనుట కంటె దీనమనస్సు కలిగి దీనులతో పొత్తు చేయుట మేలు

## 2. భూమి పంచుకొనుట:

**యెహె 47:13** ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా సరిహద్దులను బట్టి ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల ప్రకారము మీరు స్వాస్థ్యముగా పంచుకొనవలసిన భూమి యిది; యోసేపు సంతతికి రెండు భాగములియ్యవలెను.

## 3. ఆస్తి పంచుకొనుట:

**లూకా 15:12** వారిలో చిన్నవాడు తండ్రీ, ఆస్తిలో నాకు వచ్చు భాగమిమ్మని తన తండ్రి నడుగగా, అతడు వారికి తన ఆస్తిని పంచిపెట్టెను.

**లూకా 11:22** అయితే అతని కంటె బలవంతుడైన ఒకడు అతని పైబడి జయించుచునప్పుడు అతడు నమ్ముకొనిన ఆయుధములనన్నిటిని లాగుకొని అతని ఆస్తిని పంచిపెట్టును.

## 4. స్వాస్థ్యములు పంచుకొనుట:

**యెషయా 49:8** యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు అనుకూల సమయమందు నేను నీ మొర నాలకించి నీకు ఉత్తరమిచ్చితిని. రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని. బయలు వెళ్లుడి అని బంధించినవారితోను బయటికి రండి అని చీకటిలో నున్న వారితోను చెప్పుచు దేశమును చక్కపరచి పాడైన స్వాస్థ్యములను పంచిపెట్టుటకై నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని.

## 5.మోషే పంచుట:

**లేవి గోత్రమునకు మోషే పంచిపెట్టలేదు.**

యెహొ 13:33- లేవి గోత్రమునకు మోషే స్వాస్థ్యము పంచిపెట్టలేదు; ఏలయనగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహూవా వారితో సెలవిచ్చినట్లు ఆయనే వారికి స్వాస్థ్యము.

మనుష్యులు పంచినప్పుడు తేడాలు, బేధాభిప్రాయాలు, అసంతృప్తి వస్తుంటాయి. ప్రభువు పంచినప్పుడు(**మత్తయి 14:20**) లో ఇలా వ్రాయబడి ఉంది. వారందరు తిని తృప్తిపొందిన తరువాత మిగిలిన ముక్కలు పండ్రెండ్రు గంపలనిండా ఎత్తిరి ఎంత మంది? 21 వ వచనం; స్త్రీలను, పిల్లలను గాక తినిన వారు ఇంచుమించు ఐదువేల మంది పురుషులు.

**6. A) క్రీస్తు పంచినవి శరీర సంబంధమైనవి:**

**క్రీస్తు రొట్టెలు పంచుట:**

**మత్తయి 16:9,10** మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలమందికి పంచిపెట్టినప్పుడు ఎన్ని గంపెళ్లు ఎత్తితిరో అదియైనను ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినప్పుడు ఎన్ని గంపెళ్లు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?

**లూకా 22:35–** మరియు ఆయన– సంచియు జాలెయు చెప్పులును లేకుండా నేను మిమ్మును పంపినప్పుడు మీకు ఏమైనను తక్కువాయెనా అని వారినడిగినప్పుడు వారు– ఏమియు తక్కువ కాలేదనిరి

దేవుడు పంచినా, పంపించినా లోటు రాదు సమృద్ధి ఉంటుంది. అదే మనుషులు పంచినా, పంపించినా కొరతలు లోటుపాటులు ఉంటాయి.

**క్రీస్తు రొట్టె చేపలు పంచుట:**

**యోహాను 21:13** యేసు వచ్చి ఆ రొట్టెను తీసికొని వారికి పంచిపెట్టెను. ఆలాగే చేపలను కూడ పంచిపెట్టెను.

**అంగలార్పు ఆహారము పంచుట:**

**యిర్మీయా 16:7** చచ్చిన వారిని గూర్చి జనులను ఓదార్చుటకు అంగలార్పు ఆహారము ఎవరును పంచిపెట్టరు;ఒకని తండ్రియైనను తల్లియైనను చనిపోయెనని యెవరును వారికి ఓదార్పు పాత్రను త్రాగనియ్యకుందురు.

దేవుడు ఆత్మను పంచినప్పుడు కూడా కొలతలేని ఆత్మను **(యోహాను3:34)** మనకు ఇచ్చాడు. కనుక మనము కూడా పంచటంలో జాగరూకత కలిగి ఉందాం.

**యేసుక్రీస్తు పంచినవి(ఆత్మ సంబంధమైనవి):**

**1.పరిశుద్ధమైన ఆహారము – ప్రభువు బల్ల పంచుట:**

**లూకా 22:17** ఆయన గిన్నె ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి మీరు దీనిని తీసికొని మీలో పంచుకొనుడి.

**లూకా 24:30** ఆయన వారితో కూడా భోజనమునకు కూర్చున్నప్పుడు, ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దాని విరిచి వారికి పంచిపెట్టగా

**2.ఆత్మ పంచుట:**

**1కొరింథీ 12:11** అయినను వీటనన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.

**6B).దేవుడు షెకమును (భుజము / భుజబలము) పంచిపెట్టుట:–**

కీర్తనలు 60:6– తన పరిశుద్ధతతోడని దేవుడుమాట యిచ్చి యున్నాడు నేను ప్రహర్షించెదను. షెకెమును పంచిపెట్టెదను సుక్కోతు లోయను కొలిపించెదను.

**6c)అపొస్తలులు పంచుట:**

అకా 2:45– ఇదియు గాక వారు తమ చరస్థిరాస్థులను అమ్మి అందరికిని వారివారి అక్కర కొలది పంచిపెట్టిరి. సంఘములో ధనవంతుడు, బీదవాడు అన్న తేడా లేకుండా వారి అక్కరలు తీర్చుకునే వెసులుబాటు అపొస్తలులు కల్పించారు.

**7.పంచిపెట్టె క్రమము:**

**రోమా 12:8** బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.

**అ)బోధించుట మాని ఆహారము పంచకూడదు:**

అకా 6:2- అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి- మేము దేవుని వాక్యము బోధించుట మాని ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు.

**ఆ)సేవకులు ఏమి పంచకూడదు:**

**హెచ్చరిక:** అన్యజనులు నా దేశమును పంచుకొనుటను బట్టి వ్యాజ్యెమాడుదును.

**యోవేలు 3:2** అన్యజనులందరిని సమకూర్చి, యెహోషాపాతు లోయలోనికి తోడుకొనిపోయి, వారు ఆయా దేశములలోనికి నా స్వాస్థమగు ఇశ్రాయేలీయులను చెదరగొట్టి, నా దేశమును తాము పంచుకొనుటను బట్టి నా జనుల పక్షమున అక్కడ నేను ఆ అన్యజనులతో వ్యాజ్యెమాడుదును.

**ఆస్తిపంచకూడదు**: సేవలో సేవకులు ఈ విషయములో జాగ్రత్త వహించాలి. **(లూకా 12:13,14)** లో ఈ సంధర్బముంది జాగ్రత్త!

పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతో ఆ పని జరిగింపవలెను అని వాక్యము హెచ్చరిస్తుంది. మనము పంచవలసినవి ఏమిటో కూడ వాక్యము వివరిస్తుంది. మరి మనము సైనికులులాగా క్రీస్తు వస్త్రములు పంచుకొను చున్నామా? ఆయన అంగీ కొరకు చీట్లు వేయుచున్నామా? లేకపోతే ఆయన ప్రేమను, వాక్యమును, ఆత్మను పంచుతున్నామా? పరీక్షించుకుందాం, పరిశీలించుకుందాం.

**8.క్రీస్తు వస్రముల్లు పంచుకొనుట:దావీదు** మహారాజు ద్వారా ప్రవచింపబడినట్లుగా ప్రభువైన యేసుక్రీస్తు వస్త్రములు పంచుకొనుట అగత్యము.యేసు క్రీస్తు వారి వస్త్రములు ఎన్ని మార్లు మార్చారో చూడండి.

**1.హేరోదు** తన సైనికులతో కలిసి ఆయనను తృణీకరించి, అపహసించి, ఆయనకు ప్రశస్తమైన వస్త్రము తొడిగించి పిలాతు యొద్దకు మరల పంపెను. **లూకా 23:11** **(Gorgeous robe)**

**2.మార్కు15:17**లో ఆయనకు ఊదారంగా వస్త్రము తొడిగించి అని వ్రాయబడి ఉంది. ఈ రంగు వస్త్రము శ్రమకు, నిందకు, అవమానానికి సూచన. మార్కు15:20లో వారు ఆయన మీద నున్న ఊదారంగు వస్త్రము తీసివేసి ఆయన బట్టలాయనకు తొడిగించి ఆయన్ను సిలువవేయుటకు తీసుకొని పోయిరి.

**3.మత్తయి 27:28**లో వారు ఆయన వస్త్రములు తీసివేసి, ఆయనకు ఎఱ్ఱని అంగీ తొడిగించి **(scarlet robe)**

**మార్కు 15-24 లో** వారాయనను సిలువవేసి, ఆయన వస్త్రముల భాగము ఎవనికి రావలెనో చీట్లు వేసి వాటిని పంచుకొనిరి.

**4. యోహాను 19:23,24**లో సైనికులు యేసును సిలువ వేసిన తరువాత ఆయన వస్త్రములు తీసుకొని ఒక్కొక్క సైనికుని కి ఒక్కొక్క భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి. ఆయన అంగీని కూడా తీసుకొని ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక వారు దానిని చింపక అది ఎవరికి వచ్చునో అని దాని కోసరము చీట్లు వేయుదుమని యొకరితోయొకరు చెప్పుకొనిరి.

**5.చనిపోయిన తరువాత** నారబట్టలు....

యోహాను 19:40- అంతట వారు యేసు దేహమును ఎత్తికొని వచ్చి, యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి.

6. లేచిన తరువాత అవి చుట్టి పెట్టి మహిమదేహంతో....తండ్రి సన్నిధికి వెళ్లారు

**యోహాను 20:7**– నారబట్టలు పడియుండుటయు, ఆయన తల రుమాలు నారబట్టలయొద్ద యుండక వేరుగా ఒకచోట చుట్టిపెట్టియుండుటయు చూచెను.

**ముగింపు:**–ప్రభువైన క్రీస్తు మనసుకు ఏమి పంచి ఇచ్చాడో వాటితో సంతృప్తి చెంది సేవచేయటం నేర్చుకోవాలి. అంతేగాని ఈ రోజు సేవకులు, సంఘాలు క్రీస్తు వస్త్రములు దొంగలు పంచుకున్నట్లుగా పంచుకుంటున్నారు. ఎవరి పరిచర్య వారు చేస్తూ ఇతరుల పరిచర్యను ఇబ్బంది పెట్టకుండా, వీలైతే కలిసి పరిచర్య చేయడం దేవుని చిత్తము మనమంతా ఒక యజమాని ద్రాక్షా తోటలోని పనివారము. మనలో మనకు పోట్లాటలు తగవు,

**ప్రేమ మాత్రమే ఉండుటకు సరిశుద్ధాత్ముడు సహాయం దయచేయును గాక! ఆమేన్!**